Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా విల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 271 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :271 | ఆదివారం 28 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

## ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్



- 10 వేల 640 కోట్ల రూపాయలు పర్యాటక రంగంలో పెట్టుబడులు తెచ్చాం
- 2029 నాటికి రాష్ట్రంలో పర్యాట ప్రాంతాల్లో 50 వేల గదులు ఉండాలనేది లక్ష్యం
- సీఎం చంద్రబాబు ఆలోచనలు మేరకు పర్యాటక పాలసీని రూపొందించాం
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్



## ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

- ప్రచారంలో జోరు పెంచిన నటుడు విజయ్
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే పోటీ
- ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వనన్న విజయ్
- అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడుకు ద్రోహం చేయనని వ్యాఖ్య
- బీజేపీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పొత్తు ఉండదని స్పష్టీకరణ


# ఏపీ పునర్: నిర్మాణం చేస్తాం

నేను.. మోదీ.. పవన్ కళ్యాణ్ ఒక టీం

మాలో ఎవరు తప్పు చేసినా చాలా నష్టం అపారం

వేంకటేశ్వర స్వామి పెట్టిన ప్రాణభిక్షతోనే పేదలకు సేవ చేస్తున్నా

- 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు
- సూపర్-6 పథకాలు, మేనిఫెస్టో హామీల అమలుపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు
- మరో పథకాన్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు
- నేను.. మోదీ.. పవన్ కళ్యాణ్ ఒక టీం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

నేను, ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక టీంగా పని చేస్తున్నామని, మాలో ఎవరు తప్పు చేసినా అపార నష్టం జరుగుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సూపర్-6 పథకాలు, మేనిఫెస్టో హామీల అమలుపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు శనివారం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే.. మనం అనుకున్న లక్ష్యానికి విఘాతం కలుగుతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఎన్డీఏ సంకల్పానికి ప్రతి ఒక్కరూ పని చేయాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడం... తెలుగు జాతిని నెంబర్-1 రాష్ట్రంగా చేయడానికి అందరూ పని చేయాలి. 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం. చెత్తపన్నును రద్దు చేశాం.. రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం.. విశాఖకు పెద్ద ఎత్తున కంపెనీలు తెచ్చాం. అంగన్వాడీలకు గ్రాట్యుటీ పెంచాం. గత ఐదేళ్ల కాలంలో చాలా దేవాలయాల్లో అపవిత్ర కార్యక్రమాలు చేశారు. - మిగతా3లో

## రాజ్యసభకు కేజ్రీవాల్?



- పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు
- ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ
- రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి



## డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

- ఒడిశాలో ప్రధాని మోదీ
- 60,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు
- ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం
- గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం
- ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి
- డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది'



## అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

## డిజిటల్ బుక్‌లో ఫిర్యాదులు, వీడియోలు రికార్డ్ అవుతున్నాయి



- 'ప్రజలకు సంక్షేమం అందించడమే అజెండాగా వైఎస్ జగన్ పాలన సాగింది
- సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాం
- భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుంది
- రాబోయే వైఎస్ జగన్ పాలనలో కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుంది
- మీ పాత్ర ప్రత్యక్షంగా ఉంటుంది.
- జగన్ చేసే యజ్ఞంలో మనం క్రియాశీలక పాత్రదారులం
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, చిత్తూరు**

ఏపీలో చంద్రబాబు అన్యాయ పాలన చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ఓట్లను తొలగించడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసు. ప్రతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి. బూత్ లెవల్‌లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. చిత్తూరులో వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన - మిగతా3లో

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు

- బీఎస్ఎన్ఎల్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది
- పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు
- ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.




# బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ



నాలెడ్జి ఎకానమీ దశనుయువత అందిపుచ్చుకోవాలి

బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ అని, స్వదేశీ 4జీ నెట్వర్క్‌తో దేశంలో కనెక్టివిటీ విప్లవం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ యాదవ్, బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి ప్రధాని మోదీ ప్రారంభించిన స్వదేశీ 4జీ నెట్వర్క్ కార్యక్రమంలో - మిగతా3లో



## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

- బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్
- తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయి
- ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు
- చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం

### సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా

## ఏకగ్రీవంగా ఎంపికైన, కామ్రేడ్ పి .హరినాథ్ రెడ్డి



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** సెప్టెంబర్ 21 నుండి 25 తేదీ వరకు చండీగర్ రాష్ట్రంలో జరిగిన, సిపిఐ జాతీయ 25వ మహా సభలు ఘనంగా నిర్వహించారు. మహాసభ చివ రి రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, 8 మంది సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అందులో చిత్తూరు జిల్లాకు చెందిన, కామ్రేడ్ పి. హరినాథ్ రెడ్డి సిబిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికవ్వడం, అభినందనీయంగా ఉందని హరినాథ్ రెడ్డి కి, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. జాతీ య కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన, హరినాథ్‌రెడ్డి, ప్రజా సమస్యలపైన, కార్మికుల సమస్యల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న, ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా ఉద్యమం లో నిర్వహించి, కార్యకర్తలకు దిక్సూచిగా ఉండి, పార్టీని ముందుకు తీసుకొని రావాలని, మనసారా కోరు కుంటూ అభినందనలు తెలిపారు.

### అంగరంగ వైభవంగా

## సుమన్ నాయుడు జన్మదిన వేడుకలు

### పేదలకు అన్నదానం నిర్వహించిన సుమన్ నాయుడు

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**



టిడిపి యువ నాయకుడు పారిశ్రామికవేత్త సుమన్ నాయుడు జన్మదిన వేడుకలు అం రంగ వైభవంగా నిర్వహించారు. సుమన్ నాయుడు జన్మదినం సందర్భంగా తిరుపతి అనాధ శ్రమంలో అన్నదానం నిర్వహించారు. అలాగే గరుడసేవ నడిచి వెళ్లే తిరుమల భక్తుల కు అన్నదానం వాటర్ బాటిల్ పంపిణీ చేశా రు. అలాగే హాస్టల్లో విద్యార్థులకు అన్నదానం నిర్వ హించారు అనంతరం మిత్రులు తెలుగు దేశం నాయకులు సుమన్ నాయుడును గజ మాలతో సన్మానించి సత్కరించారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు పారిశ్రామికవేత్త సుమన్ నాయుడు మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండడమే నా జీవిత లక్ష్యం నేను సంపాదించిన దానిలో కొంత పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని సుమన్ నాయుడు తెలిపారు. అలాగే నా పుట్టిన రోజు అనేక సేవా కార్యక్రమాలు చేశాను ఇంకా చేస్తూ ఉంటానని సుమన్ నాయుడు తెలి పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



### చల్లా రామచంద్రారెడ్డిని దుశ్శాలువతో

## సన్మానించిన బండ్ల కిరణ్ కుమార్

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** పులిచెర్ల మండలం రాజుల పల్లికి శనివారం పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డిని టిడిపి నాయకులు బండ్ల కిరణ్ కుమార్ దుశ్శాలువతో అపూర్వ ఘన స్వాగతం పలికి, సన్మానించారు.

## మహిళందరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి




**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**
మహిళందరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని నిర్లక్ష్యం చూపరాదని, తరచుగా వైద్య పరీక్షలు చేయించు కోవాలని పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పులిచెర్ల మండలం దేవళం పేట గ్రామంలో నిర్వహించిన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" సమావేశంలో పాల్గొన్న ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ కుటుంబంలో కీలకమైన మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం శక్తివంతంగా ఉంటుందన్నారు. కావున మహిళలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు.ప్రమాదకరంగా మారుతు న్న రక్తపోటు,మధుమేహం,నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కనీసం ఆరు నెలలకు ఒకసారైనా చేయించుకోవాలని హితవు పలికారు. మండల తహశీల్దార్ జయసింహ మాట్లాడుతూ ఖరీదైన వైద్యాన్ని మారుమూల గ్రామాల్లోని పేదప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇలాంటి వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తోందని, కావున ప్రజలు వీటిలో పాల్గొని ఫరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తదనంతరం చల్లా రామచంద్రా రెడ్డి వైద్య శిబిరాన్ని సందర్శించి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శిభిరంలో పాల్గొన్న అందరికీ రక్త పోటు, మధుమేహ పరీక్షలు, లక్షణాల ఆధారంగా క్యాన్సర్ స్క్రీనింగ్, అభానమోదు,గర్భవతులకు, బాలింతలకు, వయోవృద్ధులకు, కిశోర బాలికలకు ప్రత్యేక ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ అపర్ణ, సింగిల్ విండో ఛైర్మన్ లెక్కల ధనుంజయ నాయుడు, నాయకులు కుమార్ రెడ్డి, బండ్ల రమేష్ మహేష్, లోకేష్, వెంకట ముని నాయుడు, నారాయణ స్వామి నాయుడు, రాజేష్, మురళి,యర్రయ్య, రమేష్, నజీర్, ఆరోగ్య సిబ్బంది శ్రీదేవి, చంద్రయ్య, ప్రమీల, పురుషోత్తం, జబీన్ తాజ్, స్వర్ణలత,సుమిత్ర, పంచాయతీకార్యదర్శి సంతోష్ అంగన్వాడి, ఆశాకార్యకర్తలుపాల్గొన్నారు.

### రేణిగుంట విమానాశ్రయంలో

## సుజనా చౌదరికి ఘన స్వాగతం

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27 :**



శనివారం తిరుపతి పర్యటనకు విచ్చేసి న విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ కేంద్రమంత్రి సుజనా చౌదరికి రేణిగుంట విమానాశ్రయంలో బీజేపీ నేతలు కోలా ఆనంద్ ఆధ్వర్యం లో ఘనస్వాగతం లభించింది. అనంత రం ఆయన రోడ్డు మార్గాన తిరుపతి పట్టణంలో జరిగే కార్యక్రమాలకు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు కోలా ఆనంద్,మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జెల్లి మధుసూదన్, రేణిగుంట మండల అధ్యక్షుడు ప్రేమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజారాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, పవన్ మణి, అగ్ని, అశోక్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహారోగ్యం అవగాహన సదస్సు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**
శ్రీకాళహస్తి ప్రకృతి సిద్ధమైన సహజ ఆహారాల అవసరం నేటి సమాజానికి ఎంతైనా ఉందని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప తెలిపారు. శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి గ్రామంలో తేజోరస సంస్థ ఆధ్వర్యంలో ఆహారోగ్యం పేరుతో గ్రామ ప్రజలకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో ప్రకృతి సిద్ధమైన ఆహారంతో ఆరోగ్యం, రుచి ఎలా వస్తాయి అనే అంశంపై నిపుణులు విశ్లేషణాత్మకంగా వివరిం చారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ మన సమా జం సాంకేతికంగా ఎదుగుతున్నప్పటికీ, ఆరోగ్య పరంగా మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్‌లో లభిస్తున్న ప్రాసెస్డ్ ఫుడ్స్ వల్ల అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సహజమైన, సాంప్రదాయ ఆహారపు అలవాట్లను మళ్లీ ఆచరించడం తప్పనిసరి అని అన్నారు. తన చిన్న వయసులోనే ఆహారోగ్యం ఉత్పత్తులను ప్రారంభించి ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న కీర్తిను ఆయన అభినందించారు. ఇలాంటి యువత సమాజానికి మార్గ దర్శకులు కావాలి అని అన్నారు. ఔత్సాహికులు, వినియోగదారులు అడిగిన సందేహాలకు కీర్తితో పాటు ఇతర డైటీషియన్లు సమగ్ర మైన సమాధానాలు ఇచ్చారు. సహజ ఆహారం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం ఎలా సాధిం చవచ్చో వివరణాత్మకంగా వివరిం చారు. అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ మాట్లాడుతూ జగదీశ్వర రెడ్డి, తేజోరస ఫౌండర్ సంగటి విష్ణు, కీర్తీ, ఆహారోగ్యం క్లినికల్ డైటీషియన్‌లు డా.పూజిత, భాగ్యరేఖ, గోవర్ధన్, అనూష, ఆశ్రీత, యోగ గురువు సిద్ధమ్మలు డా చంద్రప్ప మర్యాద పూర్వకంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో కాపుగున్నేరి గ్రామ పెద్దలు, ప్రజలు,మహిళలు,యువత విస్తృతంగా పాల్గొన్నారు.



### సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

## జస్టిస్ ఎన్వి రమణ దంపతులను సత్కరించిన

### ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సన్నిధిలో సర్ప దోష నివారణ పూజ నిమిత్తం శ్రీకాళ హస్తికి విచ్చేసిన భారతదేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ వారి సతీమణి ఎన్వి శివమాల శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ వారి తండ్రి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు మర్యాదపూర్వ కంగా కలిసి శ్రీజ్ఞాన ప్రసూనాంబ శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వి రమణ వారితో గత పరిచయాలను గుర్తు చేసుకుంటూ గతంలో కంటే ఇప్పుడు శ్రీకాళ హస్తికి భక్తులు పెరిగారని దేవాలయం కూడా పరిశుభ్రంగా ఉందని తెలిపారు. డాక్టర్ గుడ్లూరు మయూర్ వారితో మాట్లాడుతూ త్వరలో శ్రీకాళహస్తిలో ఎంజీఎం సంస్థల తరపున సీబీ ఎస్ ఈ స్కూల్‌ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. జస్టిస్ ఎన్వి రమణ, ఎన్‌వి శివమాల మాట్లా డుతూ ఈసారి శ్రీకాళహస్తికి విచ్చేసినప్పుడు తప్పకుండా ఎంజీఎం సంస్థలను సందర్శి స్తామని ఈ సందర్భంగా ఎంజిఎం గ్రూప్ తరపున సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నందుకు వారిని కొనియాడారు.

### సీఎం చంద్రబాబు దృష్టికి

## శ్రీధర్ యాదవ్ పార్టీ సేవా కార్యక్రమాలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి చిత్తూరు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షు డు శ్రీధర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు చేసినటు వంటి ఫైల్‌ను సమర్పించారు. విజయవాడ సెక్రటేరియట్ ముఖ్య మంత్రి కార్యాలయంలో ప్రభుత్వ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూరు జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు మండలం నెల్లెపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు తెలుగుదేశం పార్టీలో చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఓర్వలేక గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వంలో శ్రీధర్ యాదవ్ ను వైసీపీ నాయకులు చాలా రకాలుగా ఇబ్బంది పెట్టి సుమారు ఎనిమిది కేసులో శ్రీధర్ యాదవ్ పై పెట్టించారు దీనితో పాటు పాస్ పోర్ట్ కూడా బ్లాక్ చేశారు. వైసిపి నాయకులు ఎన్నో కుట్రలు చేసినా ధైర్యంగా తెలుగుదేశం పార్టీలో కొనసా అలాగే చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో అరెస్టు చేసిన రోజు నుంచి నిరసన కార్యక్ర మాలు చేపట్టారు అలాగే చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు భువనేశ్వరి ప్రతి బర్త్డేకు పేదల కు చీరలు పంపిణీ అన్నదానం కేక్ కటింగ్ అనేక సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సేవలను గుర్తించి నాకు మంచి నామినేటెడ్ పోస్ట్ కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు తెలియజేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించి మంచి నామినే టెడ్ పోస్ట్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో అమ్మవారు



కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:
పులిచెర్ల మండలం జాంద్రపేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ మీనాక్షి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయంలో ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి,అభిషేక పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. అలాంటి ఉదయం అమ్మవారికి అర్చన లు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. ఉభయ దారులుగా పులిచెర్ల వస్తువులు రఘునాథరెడ్డి, వసంతమ్మ , దిలీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

### నేడు జరుగు రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని

## విజయవంతం చేద్దాం : మణి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** రాజ్యాంగ పరిరక్షణర్యాలీని విజయవంతం చేయాలని మాలమహానాడు మండలాధ్యక్షుడు కొత్త పల్లి మనీ, పిలుపునిచ్చారు. రాజ్యాంగ రక్షణ కోసం ర్యాలీలో పాల్గొనాలన్నారు. ఈనెల సెప్టెంబర్ 3వ తేదీన మాల ఉద్యోగులు సంఘ నాయకులు ఇంకా దళిత ప్రజా సంఘాలు సంయుక్తంగా కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర ప్రారంభించారు. అందులో భాగంగా మదనపల్లికు సెప్టెంబర్ 28న ఆదివారం ఉదయం 10 గంటలకు యాత్ర సభ్యులు మదన పల్లికి చేరుకుంటారు. మాల మహానాడు కార్యాలయం నుంచి, చిత్తూరు బస్టాండు టౌన్ బ్యాంక్ సర్కిల్ ద్వారా అంబేద్కర్ సర్కిల్ వరకు పాదయాత్ర జరుగుతుంది. పై కార్యక్రమానికి అంబేద్కర్ వారసులైన మాలలు విరివిగాపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని. మాల మహానా డు మండలాధ్యక్షుడు కొత్తపల్లి మనీ ఓ ప్రకటనలో తెలిపారు. కే ఈశ్వర, ఉపాధ్యక్షులు రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేంద్ర, మండల నాయకులు ముకుంద, యూత్ ప్రెసిడెంట్, వాటర్ వాష్ మణి, యూత్ వైస్ ప్రెసిడెంట్, నక్క సురేష్, జనరల్ సెక్రెటరీ, విజయ్, మండల ప్రధాన కార్య దర్శి, డేవిడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ ఈ ఆటో భూమి పూజలో పాల్గొన్న కిషన్ చంద్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**
వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లి దళితవాడ. గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ సౌజన్యంతో మరియు కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం ఏ జీ వై నిధులతో చెత్త సేకరణ కొరకు 3లక్షల, పదివేలు రూపాయలతో కొన్నటువంటి ఈ –ఆటోను వార్డు మెంబర్లు ,గౌరవ ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల సమక్షంలో ఆటోకి గుడి వద్ద పూజా కార్యక్రమాన్ని నిర్వహించి టిడిపి మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి మరియు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బాలసుబ్రమణ్యం,యువ నాయకులు భాష్యం సతీష్ నాయుడు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు సోమశేఖర్ రాజు, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శేషాద్రి, సీనియర్ నాయకులు వెంకటరమనాయుడు, గోవిందయ్య,బూత్ కన్వీనర్ బొగ్గల పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి జిన్నా,రెడ్డి కుమార్, నాగార్జున, వికాస్,వార్డ్ మెంబర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాము, మునికృష్ణ పాల్గొన్నారు.

## అంగన్ వాడి ఆధ్వర్యంలో పోషణ మహోత్సవం



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**
పౌష్టికారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమ వుతుందని పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి అన్నారు.పులిచెర్ల మండలం దేవళంపేట సచివాలయంలో శనివారం నిర్వహించిన పోషణ మహోత్స వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులు బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. బాలింతలు,గర్భవతులు పోషకాహారం తో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టికాహారం లోపాన్ని నివారిం చవచ్చు అన్నారు. పోషక విలువలు కూడిన ఆహారం చిన్నారులు తీసుకుంటే ఎలాంటి రోగాలు చిన్నపిల్లలకు దరి చేరి చేరవన్నారు. ఈ పోషణ కార్యక్రమంలో పాలు,గుడ్లు,బాలామృతం ,బియ్యం, పప్పు ,నూనె బాల సంజీవని కిట్టు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనుంజయ నాయుడు, కుమార్ రెడ్డి,తహశీల్దార్ జయసింహ, ప్రభుత్వ వైద్య అధికారి వేణుగోపాల్ రెడ్డి,టిడిపి నాయకులు మహేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సంతోష్, అంగన్వాడి కార్యకర్తలు కళావతి, శోభారాణి, శ్యామల, యర్రమ్మ ,సుధారాణి, హెల్త్ సూపర్వైజర్లు పురుషోత్తం, చంద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్‌లో ఫిర్యాదులు, వీడియోలు రికార్డ్ అవుతున్నాయి’

-మొదటిపేజీ తరువాయి

పుంగనూరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నియోజకవర్గాల సమన్వయకర్తలు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి, ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. ‘ప్రజలకు సంక్షేమం అందించడమే అజెండాగా వైఎస్ జగన్ పాలన సాగింది. సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాం. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుంది. రాబోయే వైఎస్ జగన్ పాలనలో కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుంది. మీ పాత్ర ప్రత్యక్షంగా ఉంటుంది. జగన్ చేసే యజ్ఞంలో మనం క్రియాశీలక పాత్రదారులం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కానీ, వైఎస్ జగన్.. ప్రజల సంక్షేమం లక్ష్యంగా పాలన చేశారు.

టీడీపీ కమిటీలు దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తాయి. జగనన్న సైనికులు అని గర్వంగా చెప్పుకునే విధంగా మీరు పనిచేస్తున్నారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ మేము ఉన్నాము అని చెప్తున్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. మనకు 18 లక్షలు



మంది క్రియాశీలక సైన్యం ఉంది. ఎల్లో మీడియా, సోషల్ మీడియా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు. మన వాళ్ళు సోషల్ మీడియా ద్వారా వాటిని అడ్డుకుంటున్నారు. వ్యక్తిత్వ హననం, అబద్ధపు ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియాను మన సోషల్ దీటుగా ఎదుర్కొంటోంది. వ్యక్తిగతంగా దాడికి రెడ్ బుక్ ఉపయోగించారు.

మనం డిజిటల్ బుక్‌ను లాంచ్ చేశాం. కార్యకర్తలకు ఎంత ప్రాధాన్యత ఇవ్వబోతున్నాం అనే దానికి ఇది గుర్తు. ఫిర్యాదులు వస్తున్నాయి, వీడియోలు రికార్డు చేస్తున్నాం. డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా నమోదు చేయవచ్చు. చట్టబద్ధంగా వారిని శిక్షించేందుకు ఇది ఉపయోగ పడుతుంది. ప్రతీ ఒక్కరికి పార్టీ గుర్తింపు కార్డులు అందిస్తాం, టెక్నాలజీ వాడుకుని ముందు వెళ్తున్నాం. అన్యాయమైన పాలన చంద్రబాబు సాగిస్తున్నారు. ఓటర్లను తొలగించడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసు. ప్రతీ కార్యకర్త, నాయకులు అప్రమత్తంగా ఉండాలి, బూత్ లెవల్లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలి. నిర్మాణాత్మకమైన పార్టీగా, సంస్థాగతంగా సిద్ధం చేస్తాం. రాబోయే 30 ఏళ్లలో తిరుగులేని శక్తిగా వైఎస్సార్‌సీపీని బలోపేతం చేస్తున్నాం. ప్రత్యర్థులను వణుకు పుట్టించేలా ఈరోజు పుంగనూరు నియోజకవర్గం సమావేశానికి హాజరయ్యారు. బీటలు వారిన కోటలు టీడీపీ అని వ్యాఖ్యలు చేశారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలు మేరకు గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశాం. గ్రామ కమిటీలకే పూర్తి బాధ్యత, రాబోయే ఐదేళ్లు వీరికే బాధ్యత అప్పగిస్తామన్నారు. భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ..‘రాష్ట్రంలో అన్ని కమిటీలు నియమించిన మొట్టమొదటి నియోజకవర్గం పుంగనూరు నియోజకవర్గం. రాబోయే జగనన్న ప్రభుత్వంలో కార్యక్తలకే మొదటి ప్రాధాన్యత. జగనన్న మాటగా మీరు గ్రామస్థాయిలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో జరిగిన పొరపాట్లు ఈసారి జరగనివ్వను. కార్యక్తలకే మొదటి ప్రాధాన్యత అని జగనన్న చెప్పారు. ఈసారి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది అని హామీ ఇచ్చారు.

# ఏపీ పునర్: నిర్మాణం చేస్తాం...

రామతీర్థంలో రాముని తలను తీసేశారు.. అంతర్వేదిలో రథాన్ని తగులపెట్టారు... దుర్గమ్మ గుళ్లో వెండి సింహాలను దొంగిలించారు. ఇదేంటని ప్రశ్నిస్తే... విగ్రహాలే కదా అని ఎద్దేవా చేసినట్టు మాట్లాడారు. టీటీడీలో కూడా చాలా అపచారాలు చేశారు. పీ4లో భాగంగా స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చాం. మొత్తంగా 99,822 మంది మార్గదర్శులు 9,68,513 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. ౖ రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం... దీని కోసం రూ. 14,070 కోట్లు ఖర్చు పెడుతున్నాం. 1.63 కోట్ల మంది పేదలకు రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

సూపర్ సిక్స్ మేనిఫెస్టో హామీల అమలుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో మరో సంక్షేమ పథకాన్ని సీఎం ప్రకటించారు. అక్టోబర్ 4వ తేదీన ‘ఆటో డ్రైవర్ల సేవలో’ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. చాలా ఆలోచించి ఈ పథకానికి ‘పేదల సేవలో’ అనే పేరు పెట్టామని ఉద్ఘాటించారు. ప్రతి నెలా ఫించన్లు అందించే కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా సంతృప్తి ఇస్తోందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు.

**ఏపీ పునర్: నిర్మాణం చేస్తాం...**

టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. అభివృద్ధి – సంక్షేమం – సుపరిపాలన ద్వారా ఏపీ పునర్: నిర్మాణం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాడు చెప్పామని.. నేడు అమలు చేసి చూపుతున్నామని వివరించారు. ‘ఆటోడ్రైవర్ల సేవలో’ పేరుతో ప్రతి ఏడాది రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించారు. అక్టోబరు 4వ తేదీన ‘ఆటోడ్రైవర్ల సేవలో’ పథకాన్ని ప్రారంభిస్తున్నామని.. ఏపీలోని 2,90,234 మంది లబ్ధిదారులుగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఏదైనా కారణంతో ఎవరైనా లబ్ధిదారుల పేరు ఈ జాబితాలో లేకపోతే.. వారి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని క్లారిటీ ఇచ్చారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటోడ్రైవర్ల స్కీమ్ ను వర్తింపచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పథకానికి రూ. 435 కోట్ల ఖర్చు చేస్తున్నామని వివరించారు. గత జగన్ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు రూ. 12 వేలు మాత్రమే ఇచ్చేదని.. తాము రూ. 15 వేలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



**పెద్దఎత్తున ఫించన్లు ఇస్తున్నాం..**

‘ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెద్దఎత్తున ఫించన్లు ఇస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇవ్వనన్ని ఫించన్లను కూటమి ప్రభుత్వం ఇస్తోంది. జగన్ గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫించన్లను ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బంది పెట్టింది. మా ప్రభుత్వంలో ఉన్న సచివాలయ సిబ్బందితో తొలిరోజునే 97 శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేస్తున్నాం. నెలకు రూ. 2,745 కోట్లను ఫించన్లకు ఖర్చు చేస్తున్నాం. మొత్తంగా 63.50 లక్షల మందికి ఫించన్లను పంపిణీ చేస్తున్నాం. ఫించన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలే ఉన్నారు. ఫించన్లు ఇవ్వడమే కాకుండా.. పంపిణీ ఎలా జరుగుతుందన్న అంశం మీద లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలూ తీసుకుంటున్నాం’ అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**స్త్రీ శక్తి ద్వారా రూ. 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు..**

‘ఏడాదికి రూ. 32,143 కోట్ల పెన్షన్ల నిమిత్తం మా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఏపీ తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణలో ఏడాదికి రూ. 8,179 కోట్లు, కేరళ రూ. 7,295 కోట్లు పెన్షన్ల కింద ఖర్చు పెడుతున్నాయి. అంటే పెన్షన్ల కోసం మనం ఖర్చు పెట్టే దాంట్లో పావు వంతు ఖర్చు పెడుతున్నాయి. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకూ మహిళలు 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది. ఉచిత బస్సు స్కీమ్ కు ఏడాదికి రూ. 2,963 కోట్లను కూటమి ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.. అయినా ఫర్వాలేదు.. ఆనందంగా ఖర్చు పెడతాం. స్త్రీ శక్తి పథకం నాకు చాలా సంతృప్తినిచ్చిన పథకం. డ్రైవర్లు, కండక్టర్లు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఏపీలో ఉన్న 97 శాతం మందికి స్త్రీ శక్తి పథకం గురించి తెలుసు. 85 శాతం మంది ఈ పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. దీని అమలుతో సోషల్ గేదరింగ్ పెరిగింది. మహిళలకు ఉచిత ప్రయాణాల వల్ల డబ్బు కూడా ఆదా అయింది. ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీ శక్తి పథకం తోడ్పడింది’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దశమి నాటికి అమరావతి సర్కార్ భవనం... ఓపెనింగ్

6 ఎకరాలు... 160 కోట్లు..!

**విజయవాడ :** ఎట్టకేలకు అమరావతిలో తొలి బిల్డింగ్ రెడీ అయింది. ఎంతవరకు కార్యకలాపాలు సాగిస్తున్న బిల్డింగ్స్ అన్నీ కూడా తాత్కాలిక రాజధానిలో భాగమే. దీనిపైన కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమర్శలు ఎదుర్కొంటూ వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక గత అనుభవాల దృష్ట్యా రాజధాని పనులను వేగవంతం చేసింది. అందులో భాగంగా అమరావతిలో మొట్టమొదటి శాశ్వత కార్యాలయం రెడీ అయింది. అమరావతి పనులను సమీక్షించే సీఆర్డీఏ కార్యాలయ భవనంగా సీడ్ యాక్సీస్ రోడ్ లో రాయపూడి వద్ద సీఆర్డీఏ బిల్డింగ్ ని గ్రాండ్ గా కట్టారు బిల్డింగ్‌ని ఉ+7 మోడల్లో కట్టారు. బిల్డింగ్ ని బయటి నుంచి చూసే వాళ్లకు అమరావతి ని గుర్తు చేసేలా “ం” అనే అక్షరం కనిపించేలా డిజైన్ చేశారు. దీనిలో మొదటి అంతస్తులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. ఇక్కడి నుంచే అమరావతి రాజధాని పనుల సమీక్ష, పొల్యూషన్ కంట్రోల్, వర్షపు నీటిని పంప్ చేయడం వంటి పనులను సూపర్వైజ్ చేస్తుంటారు. రెండు మూడు నాలుగు అంతస్తులను సీఆర్డీఏ సిబ్బంది, అధికారులు వాడుకుంటారు. 5,6 అంతస్తులను అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ తన కార్యాలయంగా వాడుకోబోతుంది. అమరావతిలో ఎలాంటి సంస్థలు రావాలి, రాజధాని అభివృద్ధి వంటి అంశాలను ఈ సంస్థ మానిటరింగ్ చేస్తుంది. ఇక ఏడో అంతస్తులో మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ కార్యాలయం ఉంటుంది. ప్రస్తుతం ఆ శాఖకు మంత్రి నారాయణ. పూర్తిస్థాయిలో రాజధాని నిర్మాణం, అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్నాయి కాబట్టి ఆయన కార్యాలయం కూడా బిల్డింగ్ లోనే ఉండాలని ముఖ్యమంత్రి సూచించడంతో తన ఆఫీసు కూడా ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఈ బిల్డింగ్ టెర్రస్ పై ఉద్యోగుల కోసం జిమ్, కేఫ్ వంటి ఏర్పాట్లు చేసారు. అమరావతి రాజధానిలో మొట్టమొదటి బిల్డింగ్ గా నిలిచిపోయే సీఆర్డీఏ భవంతిని వరల్డ్ క్లాస్ టెక్నాలజీ తో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో పూర్తిగా మోడరన్ గా ఉండే రిసెప్షన్, బిల్డింగ్ పైకి వెళ్లడానికి ఐదు లిఫ్టులు, ఫైర్ ఎగ్జిట్, వృత్తాకారంలో ఉండే స్టెప్స్, సెంట్రలైజ్డ్ ఏసి, ఎటు చూసినా అద్భుతంగా వెలుగుతూ ఉండే లైట్స్ లాంటి ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి. నిజానికి ఈ బిల్డింగ్ నిర్మాణం కోసం 2014–19 కాలంలోనే అప్పటి కూటమి ప్రభుత్వం ప్లాన్ రెడీ చేసింది. కానీ మధ్యలో ప్రభుత్వం మారడం, అమరావతి పనులు వెనక పడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కూటమి మళ్ళీ అధికారం లోకి రావడంతో బిల్డింగ్ నిర్మాణాన్నీ వేగంగా పూర్తి చేశారు. దీనికోసం 6 ఎకరాలు కేటాయించగా దానిలో 3.62 ఎకరాల్లో బిల్డింగ్ ఉండబోతోంది. మిగిలిన 2.51 ఎకరాల్లో పార్కింగ్, గ్రీనరీ ఏర్పాట్లు చేశారు. బిల్డింగ్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పుడు 160 కోట్లతో కేపీసీ సంస్థ ఈ ప్రాజెక్టును చేజిక్కించుకుంది. నిజానికి ఈ బిల్డింగ్ ప్రారంభోత్సవం ఎప్పుడో జరిగిపోయి ఉండాల్సింది. అయితే వర్షాల కారణంగా బ్యూటిఫికేషన్ పనులు లేట్ అయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్ 2న గాని లేదా అదే నెలలో మరో తేదీని గాని తేదీన గానీ బిల్డింగ్ ని ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం.



-మొదటిపేజీ తరువాయి

## బీఎస్ఎన్ఎల్ దేశంలో ఓ శక్తివంతమైన సంస్థ

-మొదటిపేజీ తరువాయి

సీఎం వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశంలోని 97,500 ప్రాంతాల్లో 4జీ స్వదేశీ నెట్వర్క్ ను బీఎస్ఎన్ఎల్ అందించనుంది. ఏపీలోని 10 మారుమూల గ్రామాలు సహా దేశవ్యాప్తంగా 108 గ్రామాల్లో 4జీ సేవలను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించారు. నడిపించే నాయకుడు లేక దేశం ఇన్నాళ్లు అవస్థలు పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి సరైన నేతగా ప్రధాని మోదీ సరైన స్థానంలో ఉన్నారని అన్నారు. అందుకే స్వదేశీ 4జీ నెట్వర్క్ లాంటి విప్లవాత్మక మార్పులు దేశంలో చోటు చేసుకుంటున్నాయని సీఎం అన్నారు. 1995 నుంచి దేశం టెక్నాలజీ పరంగా, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలని కలగన్నానని అది ఇప్పుడు సాకారం అవుతోందని సీఎం తెలిపారు. గతంలో టెలికామ్ రంగంలో ఇచ్చిన నివేదికతో ఇప్పుడు ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఒక బిలియన్ సబ్ స్క్రైబర్లు కలిగిన కమ్యూనికేషన్ నెట్వర్క్ తో బీఎస్ఎన్ఎల్ దేశంలోనే ఓ శక్తివంతమైన సంస్థ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి 4 పెటా బైట్ల డేటాను ప్రతీ రోజూ అందించటం అభినందనీయమని సీఎం అన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశ ప్రగతికి మరో కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. 4జీ స్టాక్ తయారు చేసుకున్న అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారటం చారిత్రాత్మకమని అని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాని మోదీ అదనపు నిధులు కేటాయించి శక్తివంతంగా తయారుచేశారని ప్రశంసించారు. భారత్ లో తయారైన కోవిడ్ వ్యాక్సీన్ వంద దేశాల్లోని వారినీ కాపాడిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆ సమయంలోనే తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని తెలిపారు. భారత్ తయారు చేసిన చాలా ఉత్పత్తులు, సాంకేతికతను విదేశాలు వినియోగిస్తున్నాయని సీఎం అన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని .. భారతీయులు, తెలుగువాళ్లు నెంబర్%–%1గా ఎదగాలని సీఎం ఆకాంక్షించారు.

## ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్

**అమరావతి :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా గోవా తరహాలో చీరాల ప్రాంతంలో బీచ్ టూరిజం అభివృద్ధిపై చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్రశ్నించారు. దీనిపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమాధానం ఇచ్చారు. బీచ్ పర్యాటకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. 10 వేల 640 కోట్ల రూపాయలు పర్యాటక రంగంలో పెట్టుబడులు తెచ్చామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పర్యాట ప్రాంతాల్లో 50 వేల గదులు ఉండాలనేది లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు మేరకు పర్యాటక పాలసీని రూపొందించామని చెప్పారు. పర్యాటకానికి పరిశ్రమ హోదా ఇచ్చామని.. దీని వల్ల పర్యాటక ప్రాజెక్టులకు రాయితీలు ఇచ్చే అవకాశం ఏర్పడిందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో హోం స్టేలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పర్యాటక రంగంలో లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టూరిజంపై శ్రద్ధ పెట్టలేదని విమర్శించారు. 2028కి హోటల్ రూంల సంఖ్య 50 వేలకు పెరుగుతాయన్నారు. టూరిజంలో ఉద్యోగాల కల్పన తమ పాలసీ అని స్పష్టం చేశారు. 2024– 29 ప్రత్యేక టూరిజం పాలసీ అమలులోకి వచ్చిందన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ వచ్చిందన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి ఏపీలో పెట్టుబడులు కోసం ముందుకు వస్తున్నారని వెల్లడించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టే ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. స్థానికంగా ఉన్న ఇంటి యజమానులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కార్వాన్‌లను ఉపయోగించి... టూరిజం అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## బంగారు కుటుంబాల సంక్షేమానికి కృషి

**-కౌన్సిలర్ జాకీర్**



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బంగారు కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని కౌన్సిలర్ జాకీర్ పేర్కొన్నారు. శనివారం మూడవ సచివాలయంలో ఆయన దత్తత తీసుకున్న బంగారు కుటుంబంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తత తీసుకున్న కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తగు చర్యలు తీసుకుంటామని వారికి ప్రభుత్వ పథకాలలో లబ్ధి కలిగిస్తామని ఆయన తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పక్కా ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారాహి దేవి అలంకారంలో అమ్మవారు



**కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** పులిచెర్ల మండలం శ్రీప్రసన్న గౌరీ దేవి సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శ్రీవారహిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర రావు దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** పులిచెర్లమండలం కల్లూరు విరుపాక్షమ్మ ఆలయంలో దసరాశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్న పూర్ణదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహామంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్దఎత్తున భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు

## లలిత త్రిపుర సుందరి దేవి
## అలంకరణలో వైష్ణవి మాత



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రులలో ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శన మిచ్చారు. వైష్ణవి దేవి, అమ్మవారికి ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సౌందర్యలహరి పారాయణం చేస్తూ అమ్మవారికి ఎంతో ఇష్టమైన తామరులతో అమ్మవారిని అలంకరించి శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పుంగనూరు చౌడేపల్లి పుదీపట్ల చుట్టు పక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉభయదారులుగా పుంగనూరుకు చెందిన అడ్వొకేట్ వెంకట్రామయ్యసెట్టి, శైలేందర్ కుమార్, ధర్మపత్ని భాగ్య లక్ష్మి, కదిరికి చెందిన లక్ష్మణ్ కుమార్, ధర్మపత్ని నందినిగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శాకాంబరీ దేవిగా బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**



ప్రముఖపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజున అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు పూజల అనంతరం శాకాంబరి దేవి అలంకారము చేశారు. వివిధ రకాల కూరగాయలు పండ్లతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. తిరుపతికి చెందిన వేణు గోపాల్ రెడ్డి, సుగుణ, చౌడేపల్లి మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి ప్రకాష్, పద్మావతి, శ్రీనివా సులు, సుమలత,శబరిస్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత మోహన్ బాబు, పద్మజ, తిరుపతి జ్యోతి, పుంగనూరు మహేంద్ర, రాధాదేవిలు శాఖాంబరి అలంకారానికి ఉభయ దారులుగా వ్యవ హరించారు. ఉబయదారులను చండీ గణపతి హోమాలలో భాగస్వాములు చేశారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు.

## ఆరోగ్య కేంద్రంలో
## సస్త్ నారి శసక్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** చౌడేపల్లి ఆరోగ్య కేంద్రంలో శనివారం సస్త్ నారి శసక్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కౌన్సిల్ సభ్యురాలు మల్లికా,వైద్యాధికారిని మోనా, సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్, ప్రసంగిస్తూ సమాజంలో మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటే కుటుంబం అదే స్థాయిలో ఉంటుందని ముఖ్యంగా మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వారిలో రక్తహీనత మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించి చికిత్స చేయిస్తే నయం అవుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం పౌష్టికాహారం గురించి వివరించారు. అనంతరం మహిళలకు పలు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య, కార్తీక్, బిజెపి మండలాధ్యక్షుడు మనోహర్, ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరి, ఏసీడీపీఓ సుజాత సూపర్వైజర్లు రాధా సులోచన, ఏఎన్ఎమ్‌లు ఆశలు అంగన్వాడి కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి
## అభినందనలు తెలిపిన వైఎస్ఆర్సిపి నాయకులు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పిసిఏ) మెంబర్‌గా నియామకమైన సందర్భంగా రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి సుంకర చక్రధర్, ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దండు జగన్మోహన్ రెడ్డిలోకనాథ్ రెడ్డి, విక్టరీ వెంకటరమణారెడ్డి, నాగరాజు నాయక్, చిన్నబాబు జాకీర్, సికె తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్షవాహనంపై కలికిరి వెంకటేశ్వరుడు ఊరేగింపు.

**పెనుమూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 27:**



పెనుమూరు మండలంలోని కలికిరి కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా నాలుగవ రోజు కల్పవృక్ష వాహనంపై ఉత్సవమూర్తిని ఆలయవీధుల్లో వైభ వంగా ఊరేగించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి దివ్యదర్శనం పొందారు. ఉదయం శుద్ధి కార్యక్రమాలు, అర్చనలు జరగగా, అనంతరం స్వామివారిని కల్పవృక్ష వాహ నంపై అలంకరించి భక్తుల కటాక్షానికి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భం గా భక్తులు నైవేద్యాలు సమర్పించి హారతులు పట్టారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి ఆలయ సిబ్బంది, అర్చకులు కృషి చేశారు.

# పట్టణంలోని మునిసిపాలిటీ కాలువల పై
# ఆక్రమిత బండలను తొలగించండి షేక్ కరీముల్లా



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** శ్రీకాళహస్తి పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాలు ఎమ్.ఎమ్.వాడ ది స్కూల్ టర్నింగ్, జయరామరావు వీధి రామ మందిరం, రంగయ్య బడి, పూసల వీధి సచివాలయం, కుమారస్వామి తిప్ప మునిసిపాల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ మసీదు ప్రాంతం, బజారు వీధి, నగిరి వీధి, లాంటి పలు ప్రాంతాలలో జల్లు పాటి వర్షానికి రోడ్లు నీట మునిగి స్థానికులకు, స్కూలు పిల్లలకు పాదచారులకు ద్విచక్ర వాహన దారులకు చాలా ఇబ్బందికరంగా ఉందనీ ఆయన చెప్పారు. కాబట్టి ఈ ప్రజా సమస్యపై దృష్టి సారించి రాబోయే వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు ఆలోచనతో కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను ప్లాస్టిక్ వాటర్ బాటిల్లను ప్లాస్టిక్ కవర్లను పూడికను తీసివేయాలని చెప్పారు అదే విధముగా కాలువ శుభ్రపరి చేందుకు కాలువలపై ఆక్రమిత బండలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అనంతరం శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనర్ పి. భవానీ ప్రసాద్ సానుకూలంగా మాట్లాడి ప్రజా సమస్యపై స్పందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బంగారు రమేష్ రాయల్, కాంగ్రెస్ పార్టీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ అర్జున గురుమూర్తి, ఎమ్మెల్యే కన్టెంటెడ్ ఎస్ చిరంజీవి,కేకేసి పట్టణ అధ్యక్షులు షేక్ ఫక్రుద్దీన్, మైనార్టీ సెల్ పట్టణ జనరల్ సెక్రెటరీ హతాన్ అల్తాఫ్, మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష, షేక్ బబ్లు, వెంకీ టి, షేక్ రహంతుల్లా, కన్నప్ప, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం కొత్తపేటలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27 :** కుప్పం పట్టణంలోని కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమానికి స్థానిక వైద్యాధికారులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యాధికారి గంగాదేవి, ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు విజయకుమారి, వైద్యులు హరిత, కొత్తపల్లి వైద్యులు సుభాష్ రాజ్ ప్రత్యేక అతిథులుగా విచ్చేసి మహిళల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించారు. మహిళా శక్తి పెంపుతోనే సమాజం బలపడుతుందని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గంగాదేవి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. ఒక తల్లి ఆరోగ్య పరిరక్ష ణతోనే పిల్లల భవిష్యత్తు సురక్షితం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు గ్రామీణ మహిళలకు వరప్రసాదం లాంటివి. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని సూచించారు. కార్యక్రమానికి రాజకీయ ప్రముఖుల రాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ కోర్ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, యూనిట్ ఇన్చార్జి ముఖేష్, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప, టిడిపి కుమ్మర సాధికార కమిటీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్, బూత్ ఇన్చార్జి కృష్ణ నాట్టార్, స్థానిక వార్డు అధ్యక్షులు సుకుమార్, మురళి, నాయకులు ఆర్ముగం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా సాధికారతకు సంఘీభావం తెలిపారు. వారు నాయకులు మాట్లాడుతూ మహిళల శక్తివంతమైన పాత్రతోనే సమాజం అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తున్నాం అని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సశక్తమవుతుందని వారు గుర్తుచేశారు. కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైద్యులు వారికి ఉచిత వైద్య సలహాలు అందించారు. రక్తపోటు, మధుమేహం, రక్తహీనత వంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించారు.

## శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్
### నూతన పశుసంచార వైద్యశాల ప్రారంభోత్సవం.



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలను రైతుల గడపదాకా చేరవేయాలన్న లక్ష్యంతో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గ నైజేషన్ ఆధ్వర్యంలో ఆధునిక మొబైల్ వెటర్నరీ క్లినిక్‌ను కొత్తయిండ్లు, చందం గ్రామం, కుప్పం ప్రాంతంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వికాస్ మర్మాత్, ప్రాజెక్ట్ డైరెక్టర్, కడా ముఖ్యఅతిథిగా హాజరై, పశువుల ఆరోగ్య అవసరాలను తీర్చే ఈ వినూత్న సేవను అభినందించారు. ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించినమెగా హెల్త్ క్యాంప్‌లో ఈ క్రింది కార్యక్రమాలు చెయ్యాడం జరిగింది. 300 ఆవులకువైద్య పరీక్షలు, చికిత్సలు, వ్యాక్సిన్లు అందించడం జరిగింది. 200 మంది రైతులు వెటర్నరీ సేవలు, సలహాలు పొందారు. 15 మంది నిపుణులైన వెటర్నరీ వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్షపతి దిదీలు గా ఎదిగిన మహిళల కృషిని అభినందించుతూ, వారిని సత్కరించడం జరిగింది. ఈ మొబైల్ వెటర్నరీ క్లినిక్ అత్యవసరసేవలు మందులు, వ్యాక్సిన్లు రైతుల గడప వద్దే అందించడంతో పాటు పశు ఆరోగ్యం, ఉత్పాదకత పెంపుకు తోడ్పడనుంది. అని శ్రీజ సంస్థ సీఈఓ తిమ్మప్ప తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీజ సంస్థ సీఈఓ. తిమ్మప్ప సూర, రాజేంద్ర బాబు పిఇస్ హెడ్, జోనల్ మేనేజర్స్, కుప్పం ఏరియా టీం, డాక్టర్స్, పిఐబి బృందం, సూపెర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు ఊరట

**పెనుమూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:**



కేంద్ర ప్రభుత్వం సమాజంలోని 1300 వస్తువులపై జీఎస్టీ తగ్గించడం సామాన్యులకు భారీ ఊరటనిచ్చిందని ఎంపీడీఓ నీలకంటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఉగ్రానంపల్లి పంచాయతీలో జరిగిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రజల వద్దకు వెళ్లి అనేక వస్తువులపై ప్రస్తుతం ఉన్న ధర గతంలో ఉన్న ధరల వ్యత్యాసాన్ని వారికి తెలియజేసారు. సామాన్యులకు భారం తగ్గిందని తెలిపారు. సామాన్యులపై భారం తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో మేలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మహిళా అధ్యక్షులు కర్జాల అరుణ, సర్పంచ్ మురళిరెడ్డి, ఎపీవో గుణశేఖర్, ఎపిఎం చిరంజీవి, సెక్రటరీలు దుర్గాప్రసాద్, లాంచన, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య సహాయకుల
## -నిర్లక్ష్యం పాడి రైతులకు శాపం






**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 27:** వి.కోట చిత్తూరు జిల్లాలోనే వి.కోట మండలం పాల దిగబడిన మొదటి స్థానంలో ఉంది. రైతులు పాడి పశువుల పై ఎక్కువ మకువ చూపిస్తూ మంచి జాతి గల పాడి పశువులను ఎంపిక చేసుకొని లక్షలు పెట్టి కొనుగోలు చేస్తారు.సన్న కారు రైతులకు పాడి పశువుల జీవనాధారం. కానీ మూగజీవాలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే వేలు ఖర్చు పెట్టాల్సిందే. ప్రతి పంచాయతీలోని రైతు సేవ కేంద్రానికి ఒక పశు వైద్య సహాయకులను ప్రభుత్వం నియమించింది. అందుబాటులో ఉండి పాడి పశువులకు వైద్యం అదేవిధంగా లక్ష్యంతో పశువైద్య సహాయకులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు విధులు నిర్వహిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలి. కానీ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎక్కడ ఉంటారో రైతులకే తెలియని పరిస్థితి.కొందరైతే 12 గంటలకు వచ్చి 2 గంటలకే ఇళ్లకు చేరుకొంటున్నారు. మరి కొంతమంది పశువైద్య సహాయకులు అయితే రైతు సేవ కేంద్రానికి పరిమితమవుతున్నారు.రైతు ఫోను ద్వారా సంప్రదిస్తే అందుబాటులో లెమ్మని,వచ్చేకి వాహనం లేదని సాకులు చెప్తు ప్రైవేటు వైద్యులకు సంప్రదించాలని రైతులకు సలహా ఇస్తున్నారు.తెలిసి తెలియని వైద్యంతో ప్రైవేట్ వైద్యులు అధిక మోతాదులు పశువులకు మందులు ఇస్తూ పశువులను మృత్యువాత పడేలా చేస్తున్నారు. అదికపాల దిగుబడి ఇచ్చే పశువులు పాలపడి దిగబడి తగ్గిపోయి రైతులు నష్టపోతున్నారు. ప్రైవేటు వైద్యులు సొంతంగా మందుల దుకాణం పెట్టుకొంటు రైతులకు ఎక్కువ ఖర్చులు వేచించేలా మందులు రాసి వల్ల దుకాణంలో కొనుగోలు చేసుకుని వస్తే వైద్యం చేస్తున్నారు.మంచి జాతి గలా పశువులకు అవుకు దూడకు సంబంధం లేకుండా యద వచ్చినప్పుడు నాసిరకం యదసూదులు వేస్తున్నారు.దీనిని అరికట్టాల్సిన అధికారులు అయితే చూసి చూడ్డానటు పాటించుకోకుండా వదిలేస్తున్నారు. ఒక్కరు ఇద్దరు సిబ్బంది అయ్యితే రైతుల దగ్గర అద్దిక మొత్తంలో వసూలు చేస్తున్నట్టు రైతులు వాపోతున్నారు.పశువైద్య సహాయకులు రైతుసేవ కేంద్రాల్లో నియమించి 3,4 సంవత్సరలు అయిన రైతులకు తెలియక పోవడం గమనార్హం.పలుమార్లు అధికారులకు తెలిపిన పాటించుకొన్న కోలేదని, అధికారులు పశు వైద్యశాలలో లో ఎప్పుడు ఉంటారో తెలియదని ఇక్కనైన జిల్లా అధికారులు స్పందించి ప్రైవేట్ వైద్యులను అరికట్టి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది పై తగ్గ చర్యలు తీసుకొని రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మెరుగైన వైద్యం అందేలా చూడాలని పాడి రైతులు కోరుతున్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143